

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలిపిన రెడ్డి కుటుంబీకులు



ఎమ్మెల్యే మాధవరంను సన్మానిస్తున్న గాయత్రినగర్ సీనియర్ సిటిజన్స్

# మాధవరానికే మా మద్దతు..

**ఎమ్మెల్యే కృష్ణారావుకు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న పలు సంఘాలు**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8 : కూకట్‌పల్లి ప్రాంతంలో నివసిస్తున్న రెడ్డిల కోసం కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీనిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గ రెడ్డి కుటుంబీకుల ఆత్మీయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు 1000 మంది రెడ్డి కుటుంబీకులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ప్రాంతంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన రెడ్డి కుటుంబాలు జీవిస్తున్నారని వారందరి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. గత ఎన్నికలలో రెడ్డి కుటుంబాలు ఇచ్చిన మద్దతు వల్లే విజయం సాధించానని ఈ ఎన్నికల్లో సైతం మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కూకట్‌పల్లి ప్రాంతంలో వైఎస్సార్ పేరుతో పార్కును ఏర్పాటు చేసి రెడ్డిల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తానని హామీనిచ్చారు. రెడ్డిలంతా సంఘటితంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మద్దతు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ బాలాజీనగర్ డివిజన్లకు చెందిన రెడ్డి కుటుంబాలు పాల్గొన్నాయి.

**ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే**

అల్లాపూర్,నవంబర్8: అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌పార్టీకే తమ స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు.బుధవారం డివిజన్ పరిధిలోని వివిధ కులసంఘాలు,సంక్షేమ సంఘాలు నాయకులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను మరో సారి ఆశీర్వదించాలన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు..**

గాయత్రినగర్‌లో జరిగిన రెడ్డిల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ పార్టీ నాయకుడు కాయితి యాదవరెడ్డిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గులాబీ కండువా కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే రామారావునగర్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేశ్, జైకుమార్.కిరణ్, తిరుమల్ ఆధ్వర్యంలో42 మంది ఎమ్మెల్యే మాధవరం సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు.



బీఎస్‌పీకాలనీలో ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేస్తున్న శ్రావణ్‌కుమార్

గాయత్రీనగర్ సుగుణ కోళ్ల అపార్టుమెంట్‌లో ప్రచారంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు





వసంతనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు



భరత్‌నగర్‌కాలనీలో కరపత్రాలు అందజేసి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్



హస్మత్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

# క్రమబద్ధీకరణతో..పేదలకు భరోసా

- ప్రభుత్వ భూములకు సర్వహక్కులు కల్పించిన సీఎం కేసీఆర్
- కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల్లో 6613 స్థలాల క్రమబద్ధీకరణ
- జీవో నం.58తో 6170 స్థలాలు..
- జీ.వో నం.59తో 356 స్థలాల క్రమబద్ధీకరణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8 : తెలిసో తెలియకో ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలు చేసుకుని జీవిస్తున్న వారికి దినదిన గండంగా ఉండేది. ప్రభుత్వ స్థలాలలో ఇంటిని నిర్మించుకుని ఏండ్ల తరబడి నివాసముంటున్న ఆ ఆస్తి ని అత్యవసర సమయాల్లో అమ్ముకోవాలంటే సరైన డాక్యుమెంటు లేక ఇబ్బందులు పడేవారు. కష్టకాలంలో ఆ ఇంటిని తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చుకోవాలన్నా బ్యాంకుల దగ్గరికి వెళ్లలేని పరిస్థితులు ఎన్నో.. ఈ సమస్యల పరిష్కారానికి గత పాలకులు ఎలాంటి పరిష్కారం చూపకపోవడంతో ఏండ్ల తరబడి ఈ సమస్యలతోనే పేదలు జీవనాన్ని కొనసాగించారు. కాగా.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పేదలకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వ భూముల్లో ఇండ్లను



క్రమబద్ధీకరణ పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు (ఫైల్)

నిర్మించుకున్న పేదలకు క్రబమద్ధీకరణ అవకాశాన్ని కల్పించింది. దీంతో వేలాది కుటుంబాలకు భరోసా లభించింది. జీవో నం. 58, 59తో క్రమబద్ధీకరణ.. ప్రభుత్వ భూముల్లో ఇండ్లను నిర్మించుకుని ఏండ్లతరబడి జీవిస్తున్న పేద కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం 2014లో జీవో నం.58, 59లతో క్రమబద్ధీకరణ అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వ స్థలంలో 125 గజాల లోపు ఇల్లు, షెడ్డు, గుడిసెలు వేసుకుని జీవించే వారికి జీవో నెం.58తో ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి పట్టాలను అందజేశారు. 125 నుంచి 1000 గజాల వరకు ఉన్న ఇల్లు, ఇతరాత్ర నిర్మాణాలు లేదా అక్రమణలో ఉన్నవారికి ప్రభుత్వం నిర్దేశించిన స్లాబుల ప్రకారం డబ్బులను చెల్లిస్తే ఆ స్థలాలను జీవో నం. 59 ద్వారా క్రమబద్ధీరించారు. జీవో నం.58 ద్వారా క్రమబద్ధీకరణ జరిగిన వారికి ఆ స్థలాలను అమ్ముకునే హక్కులేదు. కానీ.. జీవో నం.59లో క్రమబద్ధీకరణ చేసుకుంటే చట్టపరంగా అన్ని హక్కులు కల్పించారు.

**6163 స్థలాల క్రమబద్ధీకరణ..**

2014లో వచ్చిన జీవో నం.58, 59 ద్వారా కూకట్‌పల్లి, బాలానగర్ మండలాలలో 6163 స్థలాలను క్రమబద్ధీకరించారు. కూకట్‌పల్లి మండలంలో జీవో నెం.58 ద్వారా 12,136 దరఖాస్తులు రాగా 6150 దరఖాస్తులను క్రమబద్ధీకరించారు. జీవో నం.59 ద్వారా 392 దరఖాస్తులు రాగా 323 దరఖాస్తులను క్రమబద్ధీకరించారు. జీవో నెం.58 నుంచి 59 లోకి మారిన దరఖాస్తులు 1195 ఉండగా వీటిలో 72 దరఖాస్తుదారులను క్రమబద్ధీకరించారు. బాలానగర్ మండలంలో జీవో నం.58తో 375 దరఖాస్తులు రాగా 20 దరఖాస్తులు క్రమబద్ధీకరించారు. జీవో నెం.59లో 133 దరఖాస్తులు రాగా 33 దరఖాస్తులను.. జీవో నం. 58 నుంచి 59కి మారిన 15 దరఖాస్తులను క్రమబద్ధీకరించారు.

## నేడు ఎమ్మెల్యే కృష్ణారావు నామినేషన్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8 : కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీశ్ అరోరా తెలిపారు. నేడు ఉదయం కూకట్‌పల్లిలోని హనుమాన్, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీగా కూకట్‌పల్లి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి చేరుకోనున్నారు. ఉదయం 11 గంటల 16 నిమిషాలకు ఎమ్మెల్యే కృష్ణారావు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## కూకట్‌పల్లిలో 3 నామినేషన్లు దాఖలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8 : కూకట్‌పల్లి అసెంబ్లీ బరిలో నిలిచేందుకు బుధవారం మరో ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రజాఏక్తా పార్టీకి చెందిన మీదింటి అచ్యుతానంద్, మార్కిస్ట్ కమ్యూనిటీ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా చుక్కా తిరుపతి, ఇండియా ప్రజాబంధు పార్టీకి చెందిన మామిళ్ల ఆనంద్ లు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల గడువు 10వ తేదీతో ముగియనుండడంతో ఇప్పటి వరకు 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

## రెమెడీ వైద్యశాలలో నేడు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8 : కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులోని రెమెడీ వైద్యశాలలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. నేడు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు జనరల్ ఫిజీషియన్, పల్మనాలజీ, న్యూరో ఫిజీషియన్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ డాక్టర్ల పర్యవేక్షణలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

బాలానగర్, నవంబర్ 8 : గుర్తు తెలియని యువకుడి మృతదేహం ఐడీపీఎల్ ఫుట్‌పాత్‌పై లభ్యమైంది. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం..బాలానగర్ పారిశ్రామికవాడ ఐడీపీఎల్ బస్‌స్టాప్ వద్ద మృతిచెంది పడి ఉన్న గుర్తు తెలియని యువకుడి మృత దేహం లభించింది. 40 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి గత మూడు నెలలుగా స్థానికంగా భిక్షాటన చేస్తూ ఫుట్‌పాత్‌పై పడుకుంటున్నాడు. వానకు, ఎండకు, చలికి ఫుట్‌పాత్‌పై ఉండడంతో అనారోగ్యానికి గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు బావిస్తున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఎమ్మెల్యే కృష్ణారావు అఖండ మెజార్టీని సాధించాలని**

## గుల్బర్గా దర్గాలో ప్రార్థనలు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరోసారి అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ముస్లిం మైనార్టీ నేత చున్నూపాషా ఆధ్వర్యంలో అజరత్ ఖాజా బండి నవాజ్ గుల్బర్గా దర్గాలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనార్టీ సోదరులు దర్గాలో దట్టీని సమర్పించి సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే కృష్ణారావును మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఫయాజ్, ఎండీ కాజాపాషా, ఎండీ గౌస్‌పాషా, ఎండీ అబీద్, రఫీక్, టింకుచైతన్య, అద్నాన్ లు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 8


